భాస్కర స్తోత్రమ్


శ్రీరస్తు

- భావార్థముతో -

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ భాస్కర స్తోత్రమ్ - భావార్థముతో -

01. హంసాయ భువనధ్వాంత ధ్వంసా మితతేజసే।
హంసవాహన రూపాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

ఆధ్యాత్మిక గురువుగా, ఈ ప్రపంచమును అలుముకున్న తిమిరాంధకారమును తొలగించే వానిగా, హంసవాహన రూపుడైన వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

02. వేదాంగాయ పతంగాయ విహంగారూఢ మూర్తయే।
హరిద్వర్ణతురంగాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

ఆధ్యాత్మిక వేత్తగా, ఆకాశములో నిలచి విహరించే దేవునిగా, ఆకుపచ్చని గుర్రములను కట్టిన రథములో విహరించే వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

03. భువనత్రయదీప్తాయ భుక్తిముక్తి ప్రదాయ చ।
భక్తదారిద్ర్యనాశాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

మూడు జగములకు వెలుగును ప్రసాదించే దేవునిగా, భక్తి వైరాగ్యాలను ప్రసాదించి, పేదరికమును తొలగించే వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

04. లోకాలోకప్రకాశాయ సర్వలోకైక చక్షుషే।
లోకోత్తరచరిత్రాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

అన్ని లోకములలోనూ ప్రకాశించువాడై, సకల లోకములకు నేత్రములుగా భాసించే, వెలుగులను ప్రసాదించే లోకోత్తరుడైన భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

05. సప్తలోకప్రకాశాయ సప్తసప్తిరథాయ చ।
సప్తద్వీపప్రకాశాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

ఏడు లోకములకు వెలుగును ప్రసాదించి, ఏడు గుర్రములు అమర్చిన రథముపై ఆశీనుడై, సప్త ద్వీపములను ప్రకాశింపచేసి వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

06. మార్తాండాయ ద్యుమణయే భానవే చిత్రభానవే।
ప్రభాకరాయ మిత్రాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

ఆకాశములో విహరించే పక్షి స్వరూపునిగా, మెరిసిపోయే రత్నముగా వివిధ రకములైన మెరుపులు కలవాడై, ఈ ప్రపంచాన్ని స్పష్టముగా దృష్టి గోచరము చేసే వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

07. నమస్తే కమలానాథ నమస్తే కమలప్రియ।
నమః కమలహస్తాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

కమల పుష్పముల నాథునిగా, వాని ప్రియ మిత్రుడిగా, అవి తమ సర్వస్వముగా భావించే వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

08. నమస్తే బ్రహ్మరూపాయ నమస్తే విష్ణురూపిణే।
నమస్తే రుద్రరూపాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

బ్రహ్మ రూపుడు, విష్ణు రూపుడు, రుద్ర రూపుడు అయిన వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

09. సత్యజ్ఞానస్వరూపాయ సహస్రకిరణాయ చ
గీర్వాణభీతినాశాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

సత్యమునకు, జ్ఞానమునకు ప్రతిరూపమైనవాడు, అనంత కిరణములతో ప్రకాశించువాడు, దేవతల భయమును తొలగింపజేసి వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

10. సర్వదుఃఖోపశాంతాయ సర్వపాపహరాయ చ
సర్వవ్యాధివినాశాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

అన్ని రకములైన దుఃఖములను తొలగించి, అన్ని పాపములను నశింపచేసి, అన్ని వ్యాధులను నివారించే వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

11. సహస్రపత్రనేత్రాయ సహస్రాక్షస్తుతాయ చ
సహస్రనామధేయాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

తన కిరణములలో సహస్ర నేత్రములు కలిగినవాడై, సహస్ర నేత్రములు కలిగిన ఇంద్రునిచే ఆరాధించబడినవాడై, సహస్రనాముడైన వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

12. నిత్యాయ నిరవద్యాయ నిర్మలజ్ఞానమూర్తయే।
నిగమార్థప్రకాశాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

ఎప్పటికి నిలచి ఉండువాడై, ఎటువంటి మచ్చ లేనివాడై, శుద్ధమైన జ్ఞానము కలవాడై, పవిత్ర భావములను వ్యక్తపరచువాడైన వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

13. ఆదిమధ్యాంతశూన్యాయ వేదవేదాన్తవేదినే।
నాదబిందుస్వరూపాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

ఆది, మధ్య, అంతములు లేనివాడై, వేద వేదాంతముల జ్ఞాన స్వరూపము తానై, ధ్వనిస్వరూపుడైన వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

14. నిర్మలజ్ఞానరూపాయ రమ్యతేజస్స్వరూపిణే।
బ్రహ్మతేజస్స్వరూపాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

మలినము లేని జ్ఞానస్వరూపుడై, దివ్యమైన ప్రకాశము కలవాడై, బ్రహ్మ సమానమైన తేజముతో ప్రకాశించే వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

15. నిత్యజ్ఞానాయ సత్యాయ నిర్మలజ్ఞానమూర్తయే।
నిగమార్థప్రకాశాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

అఖండమైన జ్ఞాన స్వరూపము కలిగినవాడై, ఎప్పటికీ నిలచి ఉండువాడై, అద్భుత ప్రకాశవంతుడై, వేదార్థములను తెలియబరిచే వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

16. కుష్టువ్యాధివినాశాయ దుష్టవ్యాధిహరాయ చ।
ఇష్టార్థదాయినే తస్మై భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

కుష్టు వ్యాధిని, ఇతర అనేకమైన చెడును కలిగించే వ్యాధులను తొలగించి, తన భక్తుల అన్ని కోరికలను ఈడేర్చే వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

17. భవరోగైకవైద్యాయ సర్వరోగాపహారిణే।
ఏకనేత్రస్వరూపాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

జాతక రీత్య సంభవించే అన్ని వ్యాధులను వైద్యుడై నివారించి, ఈ ప్రపంచ మంతటినీ ఒకే నేత్రముతో తిలకించి రక్షించే వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

18. దారిద్ర్యదోషనాశాయ ఘోరపాపహరాయ చ।
దుష్టశిక్షణ ధుర్యాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

దారిద్ర్య దోషములను తొలగించి, ఘోరాతీ ఘోరమైన పాపములను సైతము తొలగించి, దుష్ట శిక్షణ తత్పరుడైన వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

19. హోమానుష్ఠానరూపాయ కాలమృత్యుహరాయ చ।
హిరణ్యవర్ణదేహాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

హోమములు, అనుష్టానములు నిర్వహించే వారికి అకాల మృత్యువును తొలగించి, బంగారు వర్ణముతో మెరిసి పోయే వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

20. సర్వసంపత్ప్రదాత్రే చ సర్వదుఃఖవినాశినే।
సర్వోపద్రవనాశాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

సంపదలన్నిటినీ ప్రసాదించి, దుఃఖములన్నిటినీ నాశనము చేసి, అన్ని ఆపత్తులను నశింపచేసే వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

21. నమో ధర్మనిధానాయ నమః సుకృతసాక్షిణే
నమః ప్రత్యక్షరూపాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

ధర్మమే తన స్థానముగా కలవాడై, సత్కర్మలకు సాక్షియై, ప్రత్యక్ష దైవమై, వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

22. సర్వలోకైకపూర్ణాయ కాలకర్మౌఘహారిణే।
నమః పుణ్యస్వరూపాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

సమస్త లోకములలోనూ నిండి, కలి దోషములను నివారించి, పూర్ణస్వరూపుడై వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

23. ద్వంద్వవ్యాధివినాశాయ సర్వదుఃఖవినాశినే।
నమస్తాపత్రయఘ్నాయ భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

మానసిక, శారీరక, ఈ రెండురకములైన బాధలను తొలగించి, సకల దుఃఖములను నివారించి, తాపత్రయములను నివారించి వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.


24. కాలరూపాయ కళ్యాణమూర్తయే కారణాయ చ।
విద్యాయై భయసంహర్త్రే భాస్కరాయ నమో నమః॥

భాస్కరాయ నమో నమః॥

తాను స్వయముగా కాలస్వరూపుడై, మంగళ స్వరూపుడై, మంగళ కార్యనిర్వాహకుడై వెలుగులను ప్రసాదించే భాస్కరునికి నమస్కరిస్తున్నాను.

– – ఇతి శ్రీ భాస్కర స్తోత్రం సంపూర్ణమ్ – –

– – –


ధాత (చైత్రమాస సూర్య)
అర్యమ(వైశాఖమాస సూర్య)
మిత్ర(జ్యేష్ఠమాస సూర్య)
వరుణ (ఆషాఢమాస సూర్య)
పర్జన్య(ఫాల్గుణమాస సూర్య)
ఇంద్ర (శ్రావణమాస సూర్య)
పూష (మాఖమాస సూర్య)
వివస్వాన్ (భాద్రపదమాస సూర్య)
భగ (పుష్యమాస సూర్య)
అంశుమాన్
(మార్గశీర్ష సూర్య)
విష్ణు
(కార్తీకమాస సూర్య)
త్వష్ట(ఆశ్వయుజమాస సూర్య)
(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. –944 044 9650, 994 994 1430)